www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## స్వచ్ఛతాహి సేవ - ద్వారా పరిసరాల పరిశుభ్రత



4

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 231 | ఆదివారం | 19- 01 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్..!



తొలి అడుగు,, న్యూఢిల్లీ : బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ అలీఖాన్ పై కేసులో కీలక పరిణామం చోటు చేసుకున్నది. సైఫ్‌పై దాడి చేసిన నిందితుడిని ఛత్తీస్‌గఢ్‌లో ఆర్పీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. షాలిమార్ జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగీలో ప్రయాణిస్తుండగా దుర్గ్ ఆర్పీఎఫ్

2

## మహా కుంభమేళాలో వైభవంగా శ్రీనివాస కళ్యాణం



తొలి అడుగు, తిరుమల : మహా కుంభమేళా సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన శ్రీవారి నమూనా ఆలయ ప్రాంగణంలో శనివారం శ్రీనివాస కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చక బృందం శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారి ఉత్సవర్లను కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణ ధారణ,

2

# అమిత్ షా కు ఆంధ్రాలో పర్యటించే హక్కు లేదు : వైఎస్ షర్మిల



తొలి అడుగు, అమరావతి : కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా శనివారం ఏపీలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేయగా అమిత్ షా పర్యటనను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు తెలుపాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా ఆంధ్రలో అడుగుపెట్టే అర్హత లేదని ట్విటర్‌లో ఆరోపించారు. అమిత్ షా పర్యటనను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేయాలని సూచించారు. దేశ ప్రజలకు వెంటనే అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పాలి. తక్షణం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ నిర్మాతను

2

## ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి.. ఫేక్ కాల్స్ అరికట్టండి..




తొలి అడుగు,, మోసపూరిత ఫోన్ కాల్స్‌ను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం తాజాగా కీలకమైన నిర్ణయాన్ని తీసుకుంది. టెలికాం శాఖ 'సంచార్ సాథీ' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. ఇది ప్రజలకు ఫేక్ కాల్స్, మోసపూరిత లు వంటి టెలికాం మోసాలను అరికట్టే సులభమైన మార్గాన్ని అందిస్తుంది. ఈ యాప్ ద్వారా

2

# సీఎం రేవంత్ బృందం భేటీ పర్యావరణ మంత్రితో

- తెలంగాణకు సంపూర్ణ సహకారం అందిస్తామన్న సింగపూర్ మంత్రి

హైదరాబాద్, తొలి అడుగు,: సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్? ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జరిపారు.ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు.తెలంగాణలకు పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వివరించారు.

ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి వనరుల నిర్వహణ,







తెలంగాణ ఎంచుకున్న సుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందుకు అంగీకరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గుర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగపూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయుక్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

సెమీకండక్టర్ల పెట్టుబడులపై మరో ముందడుగు...

సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను

2


## పాక్ ఉగ్రవాదం ఆ దేశాన్నే కబళిస్తోంది



తొలి అడుగు, ముంబై: పొరుగుదేశమైన పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదంపై భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మరోసారి నిప్పులు చెరిగారు. ఉగ్రవాదం అనేది ఒక క్యాన్సర్ వంటిదని, పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు సొంత ప్రజలపైనే ప్రభావం చూపిస్తోందని అన్నారు.

2

## కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో దోషి అతడే



తొలి అడుగు,, దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా ఆర్జీ కార్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో సీబీఐ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో సంజయ్‌రాయ్‌ను న్యాయస్థానం దోషిగా తేల్చింది. దోషి సంజయ్ రాయ్‌కు సోమవారం శిక్ష ఖరారు చేయనుంది. 2024 ఆగష్టు9వ తేదీన ఆర్జీ కార్ మెడికల్ కాలేజీలో ఓ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం

2

# ఆ అధికారితో మనోజ్ కీలక భేటీ

హైదరాబాద్, తొలి అడుగు,,: గత కొన్ని రోజులుగా మంచు ఫ్యామిలీలో గొడవలు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. ముఖ్యంగా మంచు మోహన్‌బాబు, విష్ణు .. మనోజ్‌ల మధ్య ఆస్తి తగాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. భూతగాదాల విషయంలో అదనపు కలెక్టర్‌ను మనోజ్ కలిశారు. కాగా.. జల్‌పల్లిలో ఉన్న తన ఆస్తులను కొంతమంది అక్రమంగా ఆక్రమించుకున్నారని జిల్లా మెజిస్ట్రేట్‌కు మంచు మోహన్‌బాబు ఫిర్యాదు చేశారు. తన ఆస్తిలో ఉన్న వారందరినీ వెంటనే ఖాళీ చేయించి, తనకు



అప్పగించాలని మోహన్ బాబు కోరారు. గత కొన్ని రోజులుగా మోహన్ బాబు తిరుపతిలోనే

2

## ఉగాది నుంచి 'గద్దర్' తెలంగాణ చలనచిత్ర అవార్డులు..!



2

# సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్..!

మొదటిపేజీ తరువాయి అదుపులోకి తీసుకున్నది. ముంబయి పోలీసులు ఆర్పీఎఫ్ పోలీసులకు పంపారు. ఈ క్రమంలోనే ఆర్పీఎఫ్ పోలీసులు సదరు వ్యక్తిని ఆర్పీఎఫ్ అదుపులోకి తీసుకొని వీడియోకాల్ ద్వారా నిందితుడి గుర్తింపు ధ్రువీకరించారు. ప్రస్తుతం అతన్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. నిందితుడి ముంబయి నుంచి బిలాస్‌పూర్‌కు జనరల్ బోగీలో ప్రయాణిస్తున్నాడు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి చొరబడి ఓ వ్యక్తి దాడి చేశాడు. ఈ క్రమంలో ముంబయి పోలీసులు దుర్గ్ ఆర్పీఎఫ్ ఓ ఫొటో పంపారని.. దాని ఆధారంగా షాలిమార్ జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్ జనరల్ బోగీలో ఓ అనుమానాస్పద యువకుడిని అదుపులోకి తీసుకున్నామని ఆర్పీఎఫ్ ఇన్‌చార్జి సంజీవ్ సిన్హా తెలిపారు. ఆ యువకుడి పేరు ఆకాశ్ కైలాష్ కనౌజియా అని, అతని స్వస్థలం ముంబయి అని తెలిపారు. జ్ఞానేశ్వరి ఎక్స్‌ప్రెస్‌లో బిలాస్‌పూర్ వెళ్తున్నాడని.. టిల్డా నెవ్రాలో తెలిసినవారి ఇంటికి వెళ్తున్నానని ఆర్పీఎఫ్ పోలీసులకు తెలిపాడు. ఈ క్రమంలో ముంబయి పోలీసులు రాత్రి 8 గంటల వరకు రాయ్‌పూర్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి దుర్గ్‌కు వస్తారని ఆయన వివరించారు.

# ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకోండి.. ఫేక్ కాల్స్ అరికట్టండి..

మొదటిపేజీ తరువాయి వినియోగదారులు తమ మొబైల్ ఫోన్‌కు వచ్చే అనుమానాస్పద కాల్స్, సందేశాలను కట్టడి చేస్తుంది. టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఈ యాప్‌ను పరిచయం చేస్తూ దీని ద్వారా ప్రతి కస్టమర్ గోప్యత, భద్రతను కాపాడేందుకు కీలకమైన చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

సంచార్ సాథీ యాప్ లక్షణాలు: అనుమానాస్పద కాల్స్,: వినియోగదారులు, ఎటువంటి అనుమానాస్పద కాల్స్ లేదా %వామీ%లు వచ్చినా వాటిని సులభంగా యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు మొబైల్ కనెక్షన్ల గుర్తింపు: ఈ యాప్ ద్వారా తమ పేరు మీద జారీ చేయబడిన అన్ని మొబైల్ కనెక్షన్‌లను గుర్తించి, అవి అనధికారికంగా ఉపయోగించబడకుండా చూసుకోవచ్చు పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ హ్యాండ్‌సెట్‌ను స్విచ్ ఆఫ్ చేయడం: పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్‌ను తక్షణమే స్విచ్ ఆఫ్ చేసి, తిరిగి పొందవచ్చు.

హ్యాండ్‌సెట్ తనిఖీ: ఈ యాప్ ద్వారా మొబైల్ పరికరాల ప్రామాణికతను తనిఖీ చేసి, వినియోగదారులు నిజమైన పరికరాలను కొనుగోలు చేస్తున్నారో లేదో తెలుసుకోవచ్చు.

సంచార్ సాథీ పోర్టల్ విజయాలు: 2023లో ప్రారంభించబడిన 'సంచార్ సాథీ' పోర్టల్, సైబర్ మోసాలను అరికట్టడంలో అద్భుతమైన విజయాన్ని సాధించింది. ఈ పోర్టల్ ద్వారా ఇప్పటివరకు 2.75 కోట్ల మోసపూరిత మొబైల్ కనెక్షన్లు డిస్‌కనెక్ట్ చేయబడినవి. అదే సమయంలో 25 లక్షల దొంగిలించబడిన మొబైల్ ఫోన్లు తిరిగి పొందబడినవి. 9 కోట్లకు పైగా సందర్శనలను ఆకర్షించిన ఈ పోర్టల్, తమ సేవలను ప్రజలకు అందించే దిశలో మంచి పురోగతి సాధించింది. టెలికమ్యూనికేషన్స్ విభాగం అంతర్జాతీయ ఇన్‌కమింగ్ ఫ్రాడ్ కాల్ ప్రివెన్షన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టింది. ఇది మోసపూరిత కాల్‌లతో కూడిన సైబర్ నేరాలను ఎదుర్కోవడంలో అత్యంత ప్రభావవంతంగా ఉంటుందని నిరూపించబడింది.

మొబైల్ ఫోన్ల భద్రత: 'సంచార్ సాథీ' యాప్, ప్రజల మొబైల్ ఫోన్ల భద్రతను పెంచడానికి కీలకంగా పనిచేస్తోంది. 90 కోట్లకు పైగా స్మార్ట్‌ఫోన్ వినియోగదారులతో ఉన్న దేశంలో ఈ యాప్ ప్రతి వ్యక్తి తమ ఫోన్‌ను సురక్షితంగా ఉంచుకునే అవకాశం ఇస్తోందని చెబుతున్నారు. ఈ యాప్ ద్వారా టెలికాం సేవలను సురక్షితంగా ఉంచుకోవడమే కాకుండా, మోసపూరిత కాల్స్ నుంచి దూరంగా ఉండవచ్చు. సంచార్ సాథీ యాప్, టెలికాం మోసాలపై మాత్రమే కాకుండా, సైబర్ నేరాలకు సంబంధించిన చట్టపరమైన చర్యలను కూడా మరింత బలపరుస్తోంది. 12.38 లక్షల వాట్సాప్ ఖాతాలు, 11.6 లక్షల అక్రమ బ్యాంకు ఖాతాలను ఈ యాప్ బ్లాక్ చేసింది. ఈ చర్యల ద్వారా ప్రజలు ఆర్థిక మోసాలకు దూరంగా ఉంటారు.

# పాక్ ఉగ్రవాదం ఆ దేశాన్నే కబళిస్తోంది

మొదటిపేజీ తరువాయి శనివారంనాడిక్కడ జరిగిన 19వ నాని ఎ పాల్కీవాలా స్మారకోపన్యాసంలో ఆయన గత దశాబ్ద కాలంలో భారత్ అనుసరిస్తున్న దౌత్య విధానాలపై మాట్లాడారు. "సీమాంతర ఉగ్రవాదం విషయంలో పొరుగున ఉన్న పాకిస్థాన్ మాత్రమే మినహాయింపుగా ఉంది. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదం ఇప్పుడు వారి పాలిట శాపమైంది. క్రమంగా అది ఆ దేశ రాజకీయాల్లోకి ప్రవేశిస్తోంది. ఉగ్రవాదాన్ని అణిచివేయాలని భారత్ సహా పలు దేశాలు కోరుతున్నాయి" అని జైశంకర్ చెప్పారు. భారత్‌ను 'విశ్వబంధు'గా ఆయన అభివర్ణించారు. ప్రపంచ దేశాలతో స్నేహాన్ని పెంచుకుంటూ సమస్యలను తగ్గించుకుంటూ విశ్వవేదికపై నమ్మకమైన భాగస్వామిగా భారత్ వ్యవహరిస్తోందని, ప్రపంచ వేదికపై భారత్‌కు దక్కిన గుర్తింపే ఇందుకు నిదర్శనమని అన్నారు. భారత దౌత్య విధానం ప్రధానంగా మూడు అంశాలను అనుసరిస్తోందని, పరస్పర గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలనేవి ఆ మూడు అంశాలని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని దౌత్య విధానాలను సాగిస్తున్నామన్నారు. ఇటీవల చరిత్రలో చోటుచేసుకున్న కొన్ని ఉదాహరణలను జైశంకర్ ప్రస్తావిస్తూ.. "సంక్షోభ సమయంలో ముఖ్యంగా మహమ్మారులు వచ్చినప్పుడు, ఆర్థికమాంద్యం దశలో పొరుగున ఉన్న చిన్న దేశాలకు భారత్ భరోసా కల్పించింది. 2023లో శ్రీలంక సంక్షోభంలో పడినప్పుడు 4 బిలియన్ డాలర్ల ప్యాకేజీ అందజేశాం. బంగ్లాదేశ్‌లో ఇప్పుడు తలెత్తిన క్లిష్ట పరిస్థితులను చూస్తున్నాం. సన్నిహిత సంబంధాలు, సహకారం అనేది ఏదో ఒకరోజు సమస్యల పరిష్కారానికి మార్గమవుతుంది. పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సహకారం అనేది ఉండాలి" అని జైశంకర్ అన్నారు. పొరుగున ఉన్న మయన్మార్, ఆఫ్ఘనిస్థాన్‌తోనూ భారత్‌కు చిరకాల సత్సంబంధాలు ఉన్నాయని చెప్పారు.

# మహా కుంభమేళాలో వైభవంగా శ్రీనివాస కళ్యాణం

మొదటిపేజీ తరువాయి మాంగళ్య పూజ, మంగళ సూత్రధారణ ఘట్టాలతో స్వామి అమ్మవార్ల కల్యాణాన్ని నిర్వహించారు. చివరిగా స్వామి అమ్మవార్లకు నక్షత్ర హారతి, మంగళహారతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ డీపీపీ సెక్రెటరీ శ్రీరామ్ రఘునాథ్, డిప్యూటీ ఈవో గుణ భూషణ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గంగా హారతి సమర్పణ

మహా కుంభ మేళా సందర్భంగాదశాశ్వమేధ ఘాట్‌లో అర్చకులు శుక్రవారం సాయంత్రం గంగా హారతి సమర్పించారు. శ్రీవారి నమూనా ఆలయం నుంచి శ్రీనివాస స్వామిని దశాశ్వమేధ ఘాట్ వద్దకు మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణ తీసుకెళ్లి గంగా నదీ తీరంలో హారతి సమర్పించారు.

# ఆ అధికారితో మనోజ్ కీలక భేటీ

మొదటిపేజీ తరువాయి ఉంటున్నారు. జల్‌పల్లిలోని ఇంట్లో మంచు మనోజ్ ఫ్యామిలీ నివాసం ఉంటోంది. ఈ క్రమంలో సీనియర్ సిటిజన్ ఆక్ట్ ప్రకారం తన ఆస్తులను స్వాధీనం చేసి ఇవ్వాలని మోహన్ బాబు కోరారు. మోహన్ బాబు ఫిర్యాదుపై జిల్లా మెజిస్ట్రేట్ హోదాలో ఉన్న కలెక్టర్ స్పందించారు. పోలీసుల దగ్గర నుంచి మోహన్ బాబు ఆస్తులపై నివేదిక తీసుకున్న కలెక్టర్.. జల్‌పల్లి ఇంటిలో ఉంటున్న మంచు మనోజ్‌కు నోటీసు ఇచ్చారు. ఈ నోటీసు మేరకు మంచు మనోజ్.. ఈరోజు అడిషనల్ కలెక్టర్ ముందు విచారణకు హాజరయ్యారు. కొంత సమాచారాన్ని కూడా మంచు మనోజ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన అనంతరం మీడియాతో మంచు మనోజ్ మాట్లాడే అవకాశం ఉంది. అయితే జల్‌పల్లి ఘటనతో పాటు ఇటీవల తిరుపతిలో జరిగిన వివాదాలపై మంచు మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ పరస్పరం ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మోహన్‌బాబు, విష్ణు ఒకటిగా ఉండిగా ఫిర్యాదు చేయగా.. మనోజ్ సింగిల్‌గానే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదులపై పోలీసులు కూడా విచారణ చేశారు. ఇప్పుడు తాజాగా కలెక్టర్ ఇచ్చిన నోటీసులపై మంచు మనోజ్ విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం మనోజ్ విషయంలో కలెక్టర్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారు..

# అమిత్ షా కు ఆంధ్రాలో పర్యటించే హక్కు లేదు : వైఎస్ షర్మిల

మొదటిపేజీ తరువాయి అవమానించడం అంటే దేశ ద్రోహంతో సమానమని అన్నారు. దేశ ద్రోహుల వ్యాఖ్యలను ఖండించకుండా, క్షమాపణలు చెప్పాలని అడగకుండా, అతిథి మర్యాదలు చేసే వాళ్ళు కూడా ఈ దేశానికి ద్రోహం చేసినట్లేనని ఏపీలో కూటమి నాయకులను విమర్శించారు. రాష్ట్రంలోని దళిత, బహుజన, ఆదివాసీ, మైనారిటీ ప్రజల మీద గౌరవం ఉంటే అమిత్ షాతో బహిరంగ క్షమాపణలకు డిమాండ్ చేయాలని కోరారు.

# ఉగాది నుంచి 'గద్దర్' తెలంగాణ చలనచిత్ర అవార్డులు..!

మొదటిపేజీ తరువాయి తొలి అడుగు: , ఈ ఏడాది ఉగాది పండుగ నుంచి గద్దర్ చలనచిత్ర అవార్డుల ను తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాటు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో గద్దర్ అవార్డుల కమిటీ శనివారం సమావేశం జరిగింది. అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ నిబంధనలపై కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందించనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని భట్టి సూచించారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్‌ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో సినిమాల నిర్మాణాన్ని ప్రోత్సహించే అవార్డులను ప్రతి ఏటా అందజేయాలని నిర్ణయించి గద్దర్ తెలంగాణ సినిమా అవార్డులు ఈ ఉగాది నుంచి ప్రతి సంవత్సరం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఫీచర్ సినిమాలు, బాలల చిత్రాలు, తెలుగు సినిమాపై పుస్తకాలు తదితర వివిధ విభాగాల కింద అవార్డులు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. అవార్డుల్లో నగదు పురస్కారంతో పాటు ప్రశంసా పత్రం కూడా అందజేయనున్నట్లు చెప్పారు. గద్దర్ అవార్డుకు సంబంధించి లోగోను కూడా రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో టీఎఫ్‌డీసీ చైర్మన్ దిల్‌రాజు, ఎండీ డాక్టర్ హరీశ్, ఈడీ కిశోర్‌బాబు, కమిటీ చైర్మన్ బీ నర్సింగ్‌రావు, కమిటీ సభ్యులు జయసుధ, తమ్మారెడ్డి భరద్వాజ్, హరీశ్ శంకర్, వందేమాతరం శ్రీనివాస్, గుమ్మడి వెన్నెల, అల్లాణి శ్రీధర్, వేణు పాల్గొన్నారు.

# కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో దోషి అతడే

మొదటిపేజీ తరువాయి చేసి తర్వాత ఆమెను హత్య చేశారు. ఈ కేసు దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. దేశం మొత్తం నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై సీబీఐ దర్యాప్తు చేపట్టింది. దర్యాప్తు సంస్థ సమర్పించిన ఆధారాలతో సంజయ్ రాయ్‌ను కోర్టు దోషిగా తేల్చింది. పశ్చిమబెంగాల్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆర్‌జీ కర్ వైద్య కళాశాలలో పనిచేసే ఓ పీజీటీ(పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ) వైద్యురాలిపై 2024 ఆగస్టు9వ తేదీన అత్యాచారం చేసి, దారుణంగా హత్య చేశారు. పీజీ సెకండియర్ చదువుతున్న ఆమె.. గురువారం రాత్రి విధుల్లో ఉన్నారు. శుక్రవారం ఉదయం ఆస్పత్రిలోని మూడో అంతస్తులో ఉన్న సెమినార్ హాలులో అర్ధనగ్న స్థితిలో శవమై కనిపించారు. ఆమెపై లైంగిక దాడి జరిగినట్లు ప్రాథమిక శవపరీక్షలో నిర్ధారణ అయింది. మర్మాంగాలు, నోరు, కళ్ల నుంచి రక్తస్రావం జరిగినట్లు తేలింది. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య ఆమె హత్యకు గురై ఉండొచ్చని అప్పట్లో పోలీసులు ఓ అంచనాకు వచ్చారు. ఈ కేసులో సంజయ్ రాయ్‌ని నిందితుడిగా గుర్తించారు. ఈ కేసుపై దేశ వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో సీబీఐ రంగంలోకి దిగింది. కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తు అనంతరం కోల్‌కతాలోని ప్రత్యేక కోర్టులో సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. స్థానిక పోలీసుల దగ్గర పౌర వలంటీరుగా పనిచేస్తున్న సంజయ్ రాయ్ ఆగస్టు 9న ఈ నేరానికి పాల్పడ్డాడని పేర్కొంది.

# పర్యావరణ మంత్రితో సీఎం రేవంత్ బృందం భేటీ

మొదటిపేజీ తరువాయి ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధునిక మౌలిక సదుపాయాలు, అనుకూలమైన విధానాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షించాయి.

ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, ఆర్థికాభివృద్ధికి సహాయపడే అవకాశం ఉంది.

సెమీకండక్టర్ పరిశ్రమను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడనున్నాయి. హైదరాబాద్ ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ (ఎస్ఎస్ఐఏ)తో ప్రత్యేక రౌండ్ టేబుల్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎస్ఎస్ఐఏ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్.చుహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ చర్చల్లో రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబడిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీలకమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎఎస్ఐఏ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సెమీకండక్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. ఈ ఏడాది చివర్లో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్‌ను సందర్శించి, పరిశీలన జరుపుతారని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**– రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



తొలిఅడుగు, పాల్వంచ, జనవరి 18 : తెలంగాణా రాష్ట్ర ప్రజల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచ మండలం పరిధిలోని బసవతారకం కాలనీలో అధికారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇంటింటి సర్వే ప్రక్రియను కొత్వాల పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అధికారులు చేపట్టే ఇంటింటి సర్వే లో ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఉపాధి హామీ లబ్దిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వంటి పథకాలపై అధికారులు సర్వే జరుపుతున్నారని, అధికారులకు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహకరించాలని కొత్వాల అన్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి ఆయా పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్యాలయాల్లో గ్రామా సభలు నిర్వహించి, లబ్దిదారులను ఎంపిక చేస్తారన్నారు. ఈ నెల 26 వ తేదీ నుండి గుర్తించిన అర్హులైన ప్రజలకు, లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తారన్నారు. సర్వే ప్రక్రియలో కాంగ్రెస్ శ్రేణులు ప్రజలకు, సర్వే అధికారులకు సహకరించి తమ వంతు సహకారం అందించాలని కొత్వాల అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో తెలిపిన ఆరు గ్యారంటీలలో రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ గృహాలు మంజూరు వంటి పథకాలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు నిలవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ జి. వివేక్, మండల అభివృద్ధి అధికారి కె. విజయభాస్కర్ రెడ్డి, ఎపీఎం ఎన్. రాంబాబు, పంచాయతీ కార్యదర్శి అజ్మీరా రాంబాబు, వెలుగు సీసీ జి. పద్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, గంధం నర్సింహారావు, పులి సత్యనారాయణ, రాపోలు ఆనంద్, దారా జాన్, ప్రేమ్ కుమార్, అజిత్, శ్రీనివాసరెడ్డి, వందరోజుల శ్రీను, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్వారీ గూడెంలో ఎన్టీ రామారావు వర్ధంతి



తొలి అడుగు, దమ్మపేట, జనవరి 18 : దమ్మపేట మండలం, పట్వారి గూడెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, దమ్మపేట మండల సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కట్టం ఎర్రప్ప దొర ఆధ్వర్యంలో పట్వారి గూడెం సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు నాగేశ్వరరావు, కొయ్యల అచ్యుతారావు, చెల్లి కానీ భాస్కరరావు, చిన్న కృష్ణ, మాజీ ఎంపీటీసీ కోరం అర్జున్ రావు, కోరం సుధాకర్ రావు, చెల్లి కానీ ప్రసాదరావు, కోరం ప్రసాద్, గ్రామ పెద్దలు, ఎన్టీఆర్ అభిమానులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ ఎమ్మెల్యే కు వినతి



తొలిఅడుగు, జనగాం, జనవరి 18: బాణాపురంలో అండర్పాస్ ఏర్పాటు చేయాలని దానికి జనగామ ఎమ్మెల్యే చొరవ తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సమన్వయం చేసి 15 గ్రామాలకు అదే రకంగా ఇందిరమ్మ కాలనీకి ఏసి రెడ్డి నగర్కు ఉపయోగపడే విధంగా అండర్ పాస్ ఏర్పాటు కు కృషి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయమై నేషనల్ హైవే అథారిటీకి ఈ ఎన్ సిస అధికారులకు అలాగే రోడ్డు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతానని హామీ ఇచ్చారు.... ఈ కార్యక్రమంలో సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మూకు కనకారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు:

**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్**



తొలి అడుగు, కల్వకుర్తి, జనవరి 18 : కల్వకుర్తి శాసనసభ్యులు పేదల పెన్నిధి ప్రజా నాయకుడు కసిరెడ్డి నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. చిరునవ్వే మా ఆశాజ్యోతి పేదల పెన్నిధి ప్రజాసంక్షేమం కోసం పోరాడే ప్రజానేతవి విద్యావేత్త సౌమ్యులు. కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. కడ్తాల్ మండల కేంద్రలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పండుగలు గ్రామాలలో ఉత్సవంగా జరుపుకోవాలి అందుకోసమే బిపిఎల్ నిర్వహిస్తున్నా: సారధి సేవా సంస్థ బ్రాహ్మణగూడ



తొలిఅడుగు, హత్నూర, జనవరి 18 : హత్నూర మండలంలోని బ్రాహ్మణగూడ గ్రామంలో గత మూడు రోజుల నుంచి సంక్రాంతి పండుగ అనుసరించుకొని సారధి సేవా సంస్థ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసింది , చెస్ గేమ్, నిర్వహించడం జరిగింది. వీరికి సారథి సేవా సంస్థ క్రికెట్ మొదటి బహుమతి, రెండవ బహుమతి సారధి సేవా సంస్థ నిర్వహించినట్లు యువకులు తెలిపారు. వాళ్లు మాట్లాడుతూ ఈ సీజన్తో 3 మూడవసారని తెలిపారు ఇలా ప్రతిసారి ఆడడం వలన ఊరు నుండి బయటకు వెళ్లిన వారు కూడా వచ్చి పార్టిసిపేట్ చేయడం మాకు ఎంతో ఆనందకరంగా ఉంది అని తెలిపారు ఓటమిలో గెలుపులు అనేవి సహజం మేమందరం సోదర భావంతోనే గత మూడు సంవత్సరాల నుంచి ఆడుతున్నాం మాకు ఎంతో ఆనందంగా ఉంది. క్రికెట్ మొదటి బహుమతి శివాజీ స్ట్రైకర్స్, రెండవ బహుమతి వీకే టీం గెలుచుకున్నారు అనంతరం ఒకరి అభిప్రాయాలు ఒకరు తెలియపరచుకున్నారు యువకులందరూ కలిసి ప్రతి సంవత్సరం ఇలాగే జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు.

# శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ గౌరవ వందనం స్వీకరణ



తొలి అడుగు జంగారెడ్డిగూడెం: చింతలపూడిలోని అగ్నిమాపక కేంద్రం వారు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ గౌరవ వందనం స్వీకరించారు.

# ఈపీఎఫ్ సేవలు సరళతరం

న్యూఢిల్లీ, తొలి అడుగు,: పీఎఫ్ చందాదారులకు ఉద్యోగ భవిష్యనిధి సంస్థ ఈపీఎఫ్వో శుభవార్తను అందించింది. పీఎఫ్ చందాదారులు తమ పేర్లను, పుట్టిన తేదీ తదితర వివరాలను మార్చుకోవడాన్ని మరింత సులభతరం చేసింది. ఇకపై యజమాని, ఈపీఎఫ్వో ఆమోదం అవసరం లేకుండానే ఆన్లైన్లో సులువుగా మార్చుకునే వీలు కల్పించింది. ఈ-కేవైసీ పూర్తి చేసిన ఈపీఎఫ్ ఖాతాలను యజమాని జోక్యం లేకుండానే ట్రాన్స్ఫర్ చేసుకునే మరో సదుపాయాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నూతన సేవలను కేంద్ర కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయా ప్రారంభించారు. ఈపీఎఫ్వో చందాదారులకు సంబంధించి వ్యక్తిగత వివరాలు పేరు, పుట్టిన తేదీ, తండ్రి/తల్లి పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగంలో చేరిన తేదీ, ఉద్యోగం వీడిన తేదీ వంటి వివరాలు ఇక నుంచి సులభంగా మార్చుకోవచ్చును. 2017 అక్టోబర్ 1 తర్వాత జారీ అయిన ఈపీఎఫ్వో చందాదారులు ఈ కొత్త సదుపాయాన్ని వినియోగించుకోవచ్చును. ఇందుకోసం ఎలాంటి డాక్యుమెంట్లు సమర్పించాల్సిన అవసరం లేదు.

## అండ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ప్రతిపాదన



తొలి అడుగు జంగారెడ్డిగూడెం 18: చింతలపూడి నియోజకవర్గంలోని జంగారెడ్డిగూడెం పట్టణానికి సుమారు 200 కోట్ల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రతిపాదనలను శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ శుక్రవారం ఏలూరు ఎంపీ పొట్ట మహేష్ కుమార్ కు అందజేశారు. సందర్భంగా ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి అందజేసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మంజూరు కి కృషి చేస్తానన్నారు.

ప్రతిపాదనలను శుక్రవారం సచివాలయంలో జరిగే ముఖ్యమంత్రి సమావేశంలో సీఎం కు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా చింతలపూడి నగర పంచాయతీ అభివృద్ధికి జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ గ్రేడ్ వన్ మున్సిపాలిటీగా ఉన్నతిపించే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడతామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులతో పాటు జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ రమణారావు, చింతలపూడి మున్సిపల్ కమిషనర్ పావని తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా వ్యర్థాల నిర్వహణలో రాంకీ యాజమాన్యం నిర్లక్ష్యం



తొలి అడుగు పరవాడ జనవరి 18 : పరవాడ మండలం తాడి గ్రామంలో ఫార్మా వ్యర్థాలను గ్రామాన్ని ఆనుకొని వున్న శివాలయం దగ్గర కొండ ప్రాంతంలో ఫార్మా వ్యర్థాలను తీసుకొచ్చి గుట్టు చప్పుడు కాకుండా ఫార్మా వ్యర్థాలను మండించడం వలన తీవ్రమైన కాలుష్యం వేదజల్లు పడుతుందని దీనికి కారణమైన యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం వ్యర్థాలు మండిస్తున్న ప్రాంతాన్ని సిఐటియు గని శెట్టి సత్యనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు గల్లా భార్గవ్ పరిశీలించారు. అనంతరం గనిశెట్టి మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం చెక్ పోస్టులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల వ్యర్థాలు ఆరుబయట గ్రామాలను ఆనుకొని వేసి మండిస్తున్నారని దీనివల్ల తీవ్ర కాలుష్యం వేద జలబడుతుందని దీనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవిన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్లు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

## స్వచ్ఛతాహి సేవ - ద్వారా పరిసరాల పరిశుభ్రత

**- చీపురు పట్టి రోడ్లు శుభ్రం చేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్**




తొలి అడుగు జంగారెడ్డిగూడెం జనవరి 18 : శాసనసభ్యులు శనివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పాత బస్టాండ్ సెంటర్లో స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేయడం కోసం పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి, మనం ఆరోగ్యంగా ఉండాలి, దేశం ఆరోగ్యంగా ఉండాలి అనే ఒక సంకల్పంతో ప్రధాని మోడీ స్వేచ్ఛ దివాస్ ప్రతి మూడవ శనివారం జరపాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు.

ఈ నినాదాన్ని మనం ప్రజల్లోకి తీసుకు వెళుతూ ప్రజలందరిని చైతన్య పరచాల్సిన బాధ్యత విద్యావంతులైన ప్రతి ఒక్కరిపై ఉందని, ఈనాడు మన ఇంట్లో శుభ్రంగా ఉంటే సరిపోదు మన ఇంటి పరిష్కారం కూడా శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని విషయాన్ని గ్రహించాలి అని, మన పరిసరాలలో మురికి నీరు చెత్తాచెదారం అపరిశుభ పరిస్థితులు ఉంటే అక్కడికి చేరే ఈగలు దోమలు బ్యాక్టీరియా వైరస్లు మనకు అంటూ వ్యాధులు కలగజేస్తున్నాయని. అవి రాకుండా ఉండాలంటే మనం పరిశుభ్రత పాటించాలని, మన తోటి వారికి కూడా తెలియజేయాలి అని, ఆ నినాదంతో మన ముందుకు సాగుదామని అంతేకాకుండా మనతో సహజీవనం చేస్తూ మనల్ని ఆరోగ్యవంతంగా ఉంచడానికి కృషి చేసే పారిశుధ్య కార్మికులను గౌరవించుకోవడం వాళ్లను సన్మానించడం మన కర్తవ్యం అని, వారిని ఆదరిద్దామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం, కామరపుకోటలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

**- ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్**



తొలి అడుగు జంగారెడ్డిగూడెం జనవరి 18: ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రాసిన కుమార్ కూటమి నాయకులతో కలిసి పూలమాలలు వేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన సేవలు గురించి పత్రికా ముఖంగా మాట్లాడుతూ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ తెలుగు భాషకు, తెలుగు వారికి గుర్తింపు తీసుకొచ్చిన మహా నాయకుడు, మహనీయుడు ఎన్టీఆర్ అని, నటుడిగా ప్రస్థానం మొదలుపెట్టి టాప్ హీరోగా తెలుగు సినీ పరిశ్రమలు ఏలి అనంతరం ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చి వారి సమస్యలు తెలుసుకొని ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ ని పరిపాలించి ఎంతోమందికి దైవముల నిలిచిన ఎన్టీఆర్, మరణించి కొన్ని సంవత్సరాల అవుతున్న ఇప్పటికీ ఆయన్ని తలుసుకుంటున్నామంటే ఆయన సాధించిన విజయాలు ఆయన చేసిన మంచి అలాంటివని నేటికీ అదే పరిపాలన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్నారని నిరంతరం ప్రజల కోసం నిరుద్యోగుల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించి ఏకైక వ్యక్తి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, తెలియజేశారు.

అనంతరం కామ్రపుకోటలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కిలారి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వృద్ధులైన మహిళలకు చీరలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు రోషన్ కుమార్ మాట్లాడుతూ తెలుగువారు గర్వించదగ్గ మహనీయుడు ఎన్టీఆర్ అని, బడుగు బలహీన వర్గాలకు తెలుగుజాతికి అవునత్యాన్ని తెచ్చిన చారిత్రక పురుషుడు ఎన్టీఆర్ అని అన్నారు. విద్యావంతులను రాజకీయాలకు తీసుకొచ్చి తెలుగువారి కి సుపరిపాలన అందించారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే గంటా మురళి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాలు ఎన్ని తరాలు తెలిసిన అందరికీ ఆదర్శప్రాయమని ఆయన ఆశయాల సాధనకు అందరం కృషి చేద్దామని అన్నారు.

కా మరపుకోట మండల టిడిపి అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ మాట్లాడుతూ రాజకీయ అధికారం కోసం కొందరు చేతుల్లోనే ఉండి బడుగు బలహీన వర్గాల వారి హక్కుల కోసం ఇబ్బంది పడుతున్న రోజుల్లో తెలుగువారిలో చైతన్యం తెచ్చి తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించిన మహోన్నతుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆయన చూపిన బాటలో తెలుగుదేశం పార్టీ నాలుగు దశాబ్దాలుగా నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గ్రామ కమిటీ అధ్యక్షుడు వజీర్ ఖాన్, గంటా సుదీర్ బాబు, గంటా సత్యం బాబు, కంఠమనేని సత్యనారాయణ మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు, అనుబంధ కమిటీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జీలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రీ-సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం




తొలి అడుగు పరవాడ జనవరి 18 : సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరవాడ మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం కలపాక పంచాయతీ స్వయంభువరం గ్రామంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన రెవెన్యూ గ్రామ సభ - అవగాహన ర్యాలీ లో తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీఓ శ్యామ్ సుందర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ సర్వేతో గ్రామాలలో ఎన్నో దశాబ్దాల నుంచి ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులు దగ్గరుండి తమ భూములను సర్వే చేయించుకోవాలని అన్నారు. ఈసందర్భంగా గ్రామంలో రైతులతో కలిసి వారు పర్యటించారు. రైతులకు పలు సమస్యలు అధికంగా ఉన్నాయని వాటి పరిష్కారానికి ఈ భూ సర్వే ఎంతో ఉపయోగపడతుందన్నారు. రైతులందరు సర్వే టీంలు కొలతలు వేసే రోజు పొలాలకు వెళ్లి తమ వద్ద ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు, లింక్ డ్యాక్‌మెంట్లు, రిజిస్ట్రేషన్ స్లాంపులు అధికారులకు చూపించాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి భూ సర్వే లేక రైతుల భూములు రికార్డులో నమోదు కాక పోవడంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరిత గతిన సర్వే పూర్తి చేయిస్తామన్నారు. అలాగే ఈ సదస్సులు ద్వారా భూ సమస్యలు, సర్వే సమస్యలు , భూ వివాదాలు, తదితర సమస్యలు పై , రైతులు నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో రి సర్వే డి.టి సురేష్ నాయుడు, వి.ఆర్.ఓ, సర్వేయర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

ఈ తీర్పు మనువాదులకు చెంపపెట్టు!


ఉన్నది ఉన్నట్లు చెప్పినా తమ మనోభావాలను దెబ్బ తీశారంటూ దెబ్బలాటలకు దిగుతున్న పరిస్థితి. తరతరాలుగా జరుగుతున్నదే. భూమి చుట్టూ సూర్యుడు తిరుగుతున్నాడని నాటి క్రైస్తవ మతగ్రంథాలు, జ్యోతిష గ్రంథాలు చెప్పినది వాస్తవం కాదని సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్నదని నిరూపించిన ఖగోళ శాస్త్రజ్ఞుడు నికోలస్ కోపర్నికస్‌పై ఐదు వందల సంవత్సరాల క్రితమే నాటి క్రైస్తవ మతవాదులు దాడి చేశారు, మూర్ఖుడని నిందించారు. చరిత్రలో ఏ మతవాదీ నిజాన్ని అంగీకరించిన దాఖలా లేదు. మన దేశంలో హిందూత్వ, ఇస్లామిక్, క్రైస్తవ మతవాదులు దానికి అతీతులు కాదు. అలాంటి వారికి 2025 జనవరి మొదటి వారంలో మద్రాస్ హైకోర్టు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చింది. తమిళనాడులో విడుతలై చిరుతాయిగల్ కచ్చి (విసికె) అనే పార్టీ ఎంపీ తిరుమావళవన్. అతని మీద 2020లో ఒక ప్రైవేటు కేసు నమోదైంది. అదేమిటంటే పెరియార్ అనే యూట్యూబ్ ఛానల్‌లో ఫిర్యాదుదారు ఒక కార్యక్రమాన్ని చూశారు. తిరుమావళవన్ మరొక వ్యక్తితో కలసి హిందూ మహిళల గురించి బహిరంగంగా చెప్పిన మాటలు వారి స్థాయిని దిగజార్చేవిగా ఉన్నాయని, వారి గురించి ఒక తప్పుడు కథనాన్ని చెప్పారని, వాటిని విని ఒక హిందువుగా అవమానకరంగా భావించానని, తన మనోభావాలను దెబ్బతీసేవిగా ఉన్నందున తగిన చర్యలు తీసుకొని శిక్షించాలన్నది కేసు సారం. ఆ కేసులో పసలేదని దాన్ని కొట్టివేయాలంటూ తిరుమావళవన్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. దాని మీద విచారణ జరిపిన న్యాయమూర్తి పి.వేలుమురుగన్ కేసును కొట్టివేస్తూ తీర్పు చెప్పారు. కరోనా సమయంలో 'పెరియార్–భారత రాజకీయాలు' అనే అంశంపై యూరోపియన్ పెరియార్ అంబేద్కర్ కామ్రేడ్స్ ఫెడరేషన్ నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల సమావేశంలో తిరుమావళవన్ ప్రసంగించారు. దానిలో మనుస్మృతిలో ఉన్న కొన్ని అంశాలను ప్రస్తావించారు. అవి తమ మనోభావాలను దెబ్బ తీశాయన్నది కేసు. అయితే తిరుమావళవన్ మనుస్మృతిలో ఉన్న అంశాలను ప్రస్తావించి వాటికి అర్థం చెప్పారు. తానుగా కొత్తగా చెప్పిందేమీ లేనందున ఎలాంటి చర్య తీసుకోనవసరం లేదంటూ న్యాయమూర్తి కేసును కొట్టివేశారు. తిరోగామి భావజాలం గురించి గతంలోనే అనేక మంది చీల్చి చెండాడారు. వాటిని పునశ్చరణ చేయవచ్చు, మరింతగా వివరించవచ్చు. అంతే కాదు ఈ తీర్పుతో ఒకటి స్పష్టమైంది. ఎవరినీ కొట్టావద్దు తిట్టావద్దు, పురాతన సంస్కృత గ్రంథాల్లో ఉన్న వాటి అసలు అర్థాలను చెబుతూ వాటిని జనంలోకి మరింతగా తీసుకువెళితే చాలు. ముంజేతిని చూసుకొనేందుకు అద్దాలు అవసరం లేదు.

ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టులో దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని 2020 నవంబరులో జస్టిస్ ఎం సత్యనారాయణన్, జస్టిస్ ఆర్ హేమలత డివిజన్ బెంచి కొట్టివేసింది. ఎస్ కాశీరామలింగం దాఖలు చేసిన ఈ వ్యాజ్యంలో బిజెపి నేత, న్యాయవాది ఆర్‌సి పాల్ కనకరాజ్ వాదించారు. ఉనికిలో లేని మనుస్మృతిని నిషేధించాలని పార్లమెంటు సభ్యుడు కోరుతూ చేసిన ప్రసంగం అశాంతికి, వివిధ తరగతులను రెచ్చగొట్టటానికి దోహదం చేసినందున సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించాలని కోర్టును కోరారు. ప్రసంగం చేయటమే గాక దాన్ని నిషేధించాలని కూడా డిమాండ్ చేశారన్నారు. మనుస్మృతి రాజ్యాంగ బద్ధమైనదేమీ కాదని, అందువలన దాన్ని ఫలాన విధంగానే చదవాలనే నిబంధనేమీ లేదని, రెండు వేల సంవత్సరాల నాటి గ్రంథానికి భాష్యాలు చెప్పవచ్చని అందువలన ఎంపీపై చర్య తీసుకోవాల్సిన అవసరం లేదని కోర్టు తీర్పు చెప్పింది. దానిలో చెప్పిన నైతిక నియమావళి రాజ్యాంగబద్ధం కాదని, వాటిని అమలు జరపలేమని న్యాయమూర్తులు పేర్కొన్నారు. వాద ప్రతివాదనల సందర్భంగా తమ పిటీషన్‌ను ఉపసంహ రించుకొని రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన అంశాలతో మరొక పిటీషన్ దాఖలు చేసేందుకు అనుమతించాలని న్యాయవాది పాల్ కనకరాజ్ కోర్టును కోరారు. చివరికి పిల్‌ను కోర్టు కొట్టివేసింది. ఈ అంశం మీదే జిల్లా కోర్టులో ఒక ప్రైవేట్ కేసును దాఖలు చేశారు.దాన్ని ఈ నెలలో హైకోర్టు కొట్టివేసింది.

మద్రాస్ హైకోర్టు తీర్పు మరో ఉదంతాన్ని గుర్తుకు తెచ్చింది. కర్ణాటకలో మైసూరు విశ్వవిద్యాలయ విశ్రాంత ప్రొఫెసర్, ప్రముఖ రచయిత, హేతువాది కెఎస్. భగవాన్. రామాయణం ఉత్తరకాండలో ఉన్న వాటిని గురించి చెప్పినందుకు హిందూత్వవాదులు అంతుచూస్తామని బెదిరించారు. గత కొద్ది సంవత్సరాలుగా ఆయన ఈ అంశాలను చెబుతున్నారు. ఉత్తరకాండలో ఉన్నదాని ప్రకారం రాముడు పదకొండువేల సంవత్సరాలు పాలించలేదని, పదకొండు ఏళ్లు మాత్రమే రాజుగా ఉన్నట్లు, అడవుల్లో తాను మద్యం తాగుతూ సీతాదేవిని కూడా తాగమని కోరినట్లు, కొందరు రామరాజ్యం తెస్తామని చెబుతున్నారని, రాముడు ఆదర్శప్రాయుడేమీ కాదని భగవాన్ చెప్పిన అంశాలు తమ మనోభావాలను గాయపరచినట్లు కొందరు ప్రైవేటు కేసును దాఖలు చేశారు. సీతాదేవిని అడవుల పాల్జేసి పట్టించుకోని, శూద్రుడైన శంబుకుణ్ని వధించిన రాముడిని ఎలా సమర్ధిస్తారని భగవాన్ ప్రశ్నించారు. "ప్రొఫెసర్ కల్‌బుర్గి, గోవింద్ పన్సారే, నరేంద్ర దబోల్కర్‌లను హత్య చేసినవారు ఇప్పుడు నన్ను కూడా చంపుతామని బెదిరిస్తున్నారు. వారికి నేను చెప్పదలచుకున్నది ఒక్కటే. మీరు మా మీద దాడి చేయవచ్చు, ముక్కలుగా నరకవచ్చు కానీ మా రచనలు సజీవంగానే ఉంటాయి. వారు నన్ను చంపవచ్చు తప్ప. నా వైఖరిని మార్చలేరు" అని భగవాన్ స్పష్టం చేశారు. ఈ వివాదం తరువాత కొంత మంది అసలు ఉత్తరకాండను వాల్మీకి రాయలేదని, తరువాత కొందరు దాన్ని చేర్చారని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. రామాయణాలు అనేకం ఉన్నాయి. దేన్ని సాధికారికంగా తీసుకోవాలో చెప్పినవారెవరూ లేదు. ఎవరికీ అలాంటి సాధికారత లేదు. ఎవరైనా పుచ్చుకుంటే దానితో అంగీకరించాలని కూడా లేదు.

మనుస్మృతిలో రాసినవి, వాటి ఆచరణ చూసి తన మనోభావాలు తీవ్రంగా గాయపడిన కారణంగానే బాబాసాహెబ్ అంబేద్కర్ వంద సంవత్సరాల క్రితమే దాన్ని తగులబెట్టి నిరసన వెల్లడించారు. సదరు మనువాదాన్ని మరింతగా ముందుకు తీసుకుపోవాలని, అది లేకుండా రచించిన రాజ్యాంగాన్ని విమర్శిస్తూ ఆర్‌ఎస్‌ఎస్ పత్రిక సంపాదకీయాలు రాసింది. రాజ్యాంగ నిర్మాతలు పక్కన పెట్టిన మనుస్మృతిని తమ న్యాయశాస్త్ర విద్యార్థులకు పాఠ్యాంశంగా పెట్టాలని ఢిల్లీ విశ్వవిద్యాలయం నిర్ణయించింది.

# పరవాడ లో ఎన్టీఆర్ కు ఘన నివాళి



తొలి అడుగు పరవాడ జనవరి 18 : మండల కేంద్రం పరవాడ గ్రామం సంతబయలు వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి సందర్భంగా పరవాడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న ఆధ్వర్యంలో నివాళులు అర్పించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎ.పి ఆయిల్ ఫెడ్ చైర్మన్, విశాఖ జిల్లా అధ్యక్షులు మరియు పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జి గండి బాబ్జి ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పులా మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు, వృద్ధులు కు దుప్పట్లు, పండ్లు, బ్రెడ్ వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ నందమూరి తారక రామారావు మరణం లేని మహారాజు గా వెలుగొందురని , బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో పేదలకు పక్క గృహాలు రెండు రూపాయలకే కిలో బియ్యం, చీర దొవతి కార్యక్రమాలను తీసుకొచ్చిన ఘనత నటసార్వభౌమ నందమూరి తారక రామారావుదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాదం శెట్టి నీలబాబు ( జి.వి.ఎం. సి కార్పొరేటర్), మాసవరపు అప్పల నాయుడు (మాజీ ఎంపీపీ), రౌతు శ్రీనివాస రావు (జి.వి.ఎం.సి కార్పొరేటర్), కన్నూరు వెంకట రమణ (సర్పంచ్), చింత కాయల ముత్యాలు( రాష్ట్ర సర్పంచ్ లు ఉపాధ్యక్షులు,సర్పంచ్), కుంద్రపు శ్రీరామ్ మూర్తి (ఎంపీటీసీ), బొండా తాతారావు (మాజీ సర్పంచ్), బొండా సన్ని దేముడు (జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు)ఇందల కొండల రావు (మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి),అర్జిల్లి అప్పలరాజు (ఎంపీటీసీ)సురాడ బంగార్రాజు (ఎంపీటీసీ), బొడ్డపల్లి అప్పారావు(మాజీ సర్పంచ్),సాలపు మోహన్ ( మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్),పైలా రామ చంద్రరావు, పైలా చిన్న అక్కు నాయుడు (మండల తెలుగు యువత అధ్యక్షులు), గంట్ల పైడిరాజు (మాజీ ఎంపీటీసీ),జనపాల రాము ( సీనియర్ టిడిపి నాయకులు), గణపర్తి ఈస్వర రావు (కోప్షన్ సభ్యులు),డి.ఎం.ల్ నాయుడు,మరిశా అప్పలరాజు(వైస్ సర్పంచ్), దాట్ల గణేశ్ రాజు, చింత కాయల రవి,గండి లక్ష్మి, యర్ర లావణ్య, గుద్దే శైలజ, వడిశల పైడిరాజు, గొర్లి శ్రీనివాస్, తేలు చలపతి రావు,కారుకొండ సన్యాసి రావు, మొల్లి బాలాజీ మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడ లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం




తొలి అడుగు పరవాడ జనవరి 18 : మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర సాధన దిశగా అడుగుల వేస్తూ., ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి ప్రభుత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో శనివారం పరవాడ మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పరవాడ మండల పరిషత్తు ఉద్యోగులు పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేస్తూ, మండల పరిషత్ జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛ ఆంధ్ర సాధనకు సంబంధించిన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో స్వచ్ఛ ఆంధ్ర సాధన సాధ్యమవుతుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై అవగాహన పెంచుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ ఎంపీడీఓ శ్యాం సుందర్, ఈ.ఓ.పి.ఆర్.డి ధర్మ రావు, పంచాయతీ కార్యదర్శి లు, మండల ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో కొత్త ఆదాయ పన్ను చట్టం?



న్యూఢిల్లీ, తొలి అడుగు : నరేంద్ర మోదీ సర్కార్ మరో విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టబోతున్నదా.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. ఆరు దశాబ్దాల క్రితం రూపొందించిన ఆదాయపు పన్ను చట్టాన్ని మార్చే దిశగా చర్యలకు ఉపక్రమించినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఇందుకు సంబంధించి వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్‌లో ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టేయోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తున్నది. రెండో విడత సమావేశాల్లో ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈసారి బడ్జెట్ సెషన్‌లో కొత్త ఆదాయపు పన్నుకు సంబంధించి బిల్లును ప్రవేశపెడుతాం. ఇది పూర్తిగా కొత్త చట్టం. ప్రస్తుతం ఉన్న చట్టాన్ని సవరించేయోచన లేదు. ప్రస్తుతం ఇందుకు సంబంధించి ముసాయిదాను న్యాయమంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నదని అధికారులు వెల్లడించారు. ఈ నూతన ఆదాయ పన్ను చట్టం, 1961ని గడిచిన ఆరు నెలలుగా సమీక్షించి చివరకు పాత చట్టాన్ని మరింత సులభతరం చేస్తూ, నిబంధనలు అందరికీ అర్థమయ్యేలా ఈ కొత్త చట్టాన్ని తెస్తున్నారు. ఈ చట్టం ప్రకారం పేజీలను 60 శాతం తగ్గనున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్..2025–26 ఆర్థిక సంవత్సరానికిగాను సార్వత్రిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోతున్నారు. ఇందుకు సంబంధించి 6,500 మంది సూచనలు ఆధారంగా ఈ నూతన చట్టాన్ని రూపొందించినట్లు చెప్పారు.



# మధుమేహం ఉన్నవారు పిస్తా తింటే..

**తొలిఅడుగు, ఆరోగ్యం :** ఈ కొవ్వులు డయాబెటిస్‌లో ప్రధాన కారకం అయిన మెరుగైన ఇన్సులిన్ సెన్సిటివిటీతో సంబంధం కలిగి ఉంటాయి. రక్తంలో చక్కెర నియంత్రణను మెరుగుపరుస్తుంది. పిస్తాలు కూడా ప్రోటీన్ అద్భుతమైన మూలం. భోజనం, చిరుతిళ్లలో ప్రోటీన్-రిచ్ ఫుడ్స్ చేర్చడం వల్ల ఆకలిని నియంత్రించడంలో, మధుమేహం ఉన్నవారిలో అతిగా తినకుండా చేస్తుంది.. పిస్తాపప్పులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఆక్సీకరణ ఒత్తిడి, మంటతో పోరాడటానికి సహాయపడతాయి. పోషకాలు పుష్కలంగా ఉన్న పిస్తాలు మొత్తం ఆరోగ్యానికి మంచివి. పిస్తా పప్పు తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. అయితే, మధుమేహం బాధితులు పిస్తా పప్పు తీసుకోవడం వల్ల షుగర్ లెవెల్స్ పెరుగుతాయా అనే అనుమానం చాలా మందిలో ఉంటుంది. అయితే ఇది నిజమా, లేదా అపోహ అనే విషయంలోకి వెళితే.. పిస్తాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి తక్కువ గ్లైసెమిక్ ఆహారాలు తినడం చాలా అవసరం. ఎందుకంటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా కూడా ఇది సహాయపడుతుంది. పిస్తా వంటి తక్కువ +× ఆహారాలు రక్తంలో చక్కెర నియంత్రణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. పిస్తాలో కరిగే ఫైబర్ ఉంటుంది. ముఖ్యంగా కరిగే ఫైబర్ కారణంగా, ఫైబర్ గ్లూకోజ్ శోషణను తగ్గిస్తుంది. భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్పైక్‌లను తగ్గిస్తుంది. పిస్తాపప్పులో ఉండే ఫైబర్ బరువు నియంత్రణలో సహాయపడుతుంది. పిస్తాలో మోనోఅన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ కొవ్వులు డయాబెటిస్‌లో ప్రధాన కారకం అయిన మెరుగైన ఇన్సులిన్ సెన్సిటివిటీతో సంబంధం కలిగి ఉంటాయి. రక్తంలో చక్కెర నియంత్రణను మెరుగుపరుస్తుంది. పిస్తాలు కూడా ప్రోటీన్ అద్భుతమైన మూలం. భోజనం, చిరుతిళ్లలో ప్రోటీన్-రిచ్ ఫుడ్స్ చేర్చడం వల్ల ఆకలిని నియంత్రించడంలో, మధుమేహం ఉన్నవారిలో అతిగా తినడాన్ని నిరోధించవచ్చు. పిస్తాపప్పులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఆక్సీకరణ ఒత్తిడి, మంటతో పోరాడటానికి సహాయపడతాయి.




# ఖాళీకడుపుతో జాజికాయ నీటిని తీసుకుంటే..

**తొలిఅడుగు, ఆరోగ్యం :** వంటల తయారీలో విరివిగా ఉపయోగించే జాజికాయలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. జాజికాయలో యాంటీ బయోటిక్, యాంటీ ఫార్మాస్యూటికల్ గుణాలు అధికంగా ఉంటాయి. జాజికాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్, ఐరన్, కాపర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. జాజికాయ కలిపిన నీటిని తాగితే చాలా మంచిది. ఖాళీ కడుపుతో జాజికాయ పొడిని నీటిలో కలిపి తాగడం వల్ల అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో జీర్ణవ్యవస్థతో పాటు, చర్మం, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. జాజికాయలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి కడుపు సమస్యల నుండి ఉపశమనం పొందడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి. జాజికాయ నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మలబద్ధకం, ఆమ్లత్వం వంటి సమస్యలు తగ్గుతాయి, మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. జాజికాయలో అనాల్జేసిక్ లక్షణాలు ఉన్నాయి. ఇవి తలనొప్పి, మైగ్రేన్ దాడుల నుండి ఉపశమనం కలిగిస్తాయి. జాజికాయ నీటిని ఉదయాన్నే తాగడం వల్ల తలనొప్పి, మైగ్రేన్ లక్షణాల నుండి గొప్ప ఉపశమనం లభిస్తుంది. జాజికాయలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. ఇది బాహ్య హానికరమైన పదార్థాలతో పోరాడటానికి శరీర సామర్థ్యాన్ని పెంచుతుంది. దీని వలన మీరు ఇన్ఫెక్షన్లకు తక్కువ అవకాశం ఉంటుంది. జాజికాయలో ఉండే ట్రిప్టోఫాన్ వంటి సహజ సమ్మేళనాలు మెదడుపై శాంతించే ప్రభావాన్ని కలిగి ఉంటాయి. జాజికాయ నీటిని తాగడం ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఇది నిద్రలేమితో బాధపడేవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. జాజికాయలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు చర్మాన్ని ఆరోగ్యంగా, శుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది మొటిమలు, ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జాజికాయ నీటిని తాగడంతో చర్మ సౌందర్యం మెరుగుపడుతుంది.



# ఫూల్ మఖానా పాలలో కలిపి తింటే..




**తొలిఅడుగు, ఆరోగ్యం :** శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఇందుకోసం పోషక విలువలున్న పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో భాగంగా చాలా మంది ప్రజలు పాలు, మఖానా కలిపి తినడానికి ఇష్టపడతారు. దీని కారణంగా శరీరంలో అనేక మార్పులు కనిపించడం ప్రారంభిస్తాయి. మఖానాలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి తక్షణ శక్తిని ఇస్తాయి. పాలలో శక్తిని ఇవ్వడానికి సహాయపడే పోషకాలు కూడా వీటిలో ఉంటాయి. ఈ రెండింటినీ కలిపి తినడం వల్ల మీకు మరింత శక్తి లభిస్తుంది. మఖానాలో తగిన మోతాదులో ప్రోటీన్ ఉంటుంది. దీన్ని పాలలో కలిపి తీసుకోవడం వల్ల కండరాలు దృఢంగా మారతాయి. ఇది శరీరం బలహీనతను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. మెగ్నీషియం, పొటాషియంతో సహా అనేక పోషకాలు ఇందులో ఉన్నాయి. అదే సమయంలో పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మఖానాలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. పాలలో కలిపి తింటే జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది. అంతే కాకుండా మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలు వచ్చే ప్రమాదం లేకపోలేదు. మీరు రాత్రి నిద్రపోకపోతే, మఖానాను పాలలో కలిపి తినండి. మెగ్నీషియం, పొటాషియం ఇందులో ఉంటాయి. ఇవి నిద్రను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మఖానాను పాలతో కలిపి తీసుకుంటే గుండెకు మేలు జరుగుతుంది. ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియం గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వీటిలో తక్కువ క్యాలరీ కంటెంట్ ఉంటుంది. మఖానాను పాలతో కలిపి తీసుకుంటే పొట్ట ఎక్కువసేపు నిండుగా ఉంటుంది, దీనివల్ల బరువు తగ్గుతారు. మఖానాలో అధిక మొత్తంలో ప్రోటీన్ ఉంటుంది. ఇది కండరాల అభివృద్ధికి సహాయపడుతుంది. మఖానాలో ఫాస్ఫరస్, మెగ్నీషియం ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. దీన్ని రోజువారీ స్నాక్స్‌గా తీసుకోవచ్చు. అంతేకాదు.. ఫూల్ మఖానాలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మఖానాలో స్పెర్మ్ నాణ్యత, కౌంట్ మెరుగుపరిచే లక్షణాలు ఉన్నాయి. మఖానాకు గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీంతో మఖానా రక్తంలోకి గ్లుకోజ్ విడుదలను నెమ్మది చేస్తుంది. దీనివల్ల ఎక్కువ సేపు కడుపు నిండిన భావన కలుగుతుంది. డయాబెటిస్ పేషెంట్లకు కూడా ఇది మంచి స్నాక్.

# చర్మంపై ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా..?

**తొలిఅడుగు, ఆరోగ్యం :** ఆరోగ్యకరమైన కాలేయం లేకుండా ఆరోగ్యంతమైన శరీరాన్ని ఊహించలేము. లివర్ మన శరీరంలో ముఖ్యమైన భాగం. దీని సరైన పనితీరు మన ఆరోగ్యానికి చాలా ముఖ్యం.. కానీ కొన్నిసార్లు కాలేయ వైఫల్యం లక్షణాలు చర్మం, ముఖంపై కనిపించడం ప్రారంభిస్తాయి. కాలేయం మన శరీరానికి చాలా ముఖ్యమైన అవయవం. శరీరం నుంచి విషాన్ని తొలగించడానికి.. అదేవిధంగా ఆరోగ్యాన్ని కాపాడటానికి లివర్ ఎన్నో విధులను నిర్వహిస్తుంది.. కాలేయం.. జీర్ణక్రియను మెరుగుపరచడానికి హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, విటమిన్లు, ప్రోటీన్లు, ఇతర వస్తువులను నిల్వ చేయడం ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఇది చాలా ఉపయోగకరమైన అవయవమని వైద్య నిపుణులు చెబుతున్నారు.. శరీరంలో కాలేయం సరిగా పనిచేయకపోతే ఆ వ్యక్తి ఎక్కువ కాలం జీవించలేడు. అటువంటి పరిస్థితిలో, ఒక వ్యక్తి తన కాలేయ సంరక్షణ.. ఆరోగ్యం గురించి ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలి. కాలేయం ఆరోగ్యవంతంగా ఉండాలంటే ముఖ్యంగా ఆహారంపై శ్రద్ధ పెట్టడం చాలా అవసరం. చాలా సార్లు కాలేయం పనిచేయకపోవడం, వైఫల్యం అనేది గుర్తించకుండానే జరుగుతుంది.. ముందుగా గుర్తిస్తే చికిత్స సులభం.. ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.. కాలేయం ఇబ్బందుల్లో పడితే.. దాని లక్షణాలు వ్యక్తి ముఖం.. శరీరంపై కనిపించడం ప్రారంభిస్తాయి. ఒక వ్యక్తి ముఖం లేదా శరీరంపై అలాంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. వీటిలో కామెర్లు, అలసట, బలహీనత, కడుపు నొప్పి లేదా వాపు, ఆకలి లేకపోవడం, వాంతులు లేదా వికారం, నలుపు లేదా ముదురు మూత్రం లాంటి లక్షణాలు కనిపిస్తాయి.. మీకు ముఖ్యంగా ఈ లక్షణాలు ఏవైనా అనిపిస్తే, వెంటనే మీ వైద్యుడిని సంప్రదించండి.

**కామెర్లు:** కామెర్లు ఒక సాధారణ లక్షణం.. దీనిలో చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. మొహంపై మొటిమలు పెరుగుతాయి.. ముఖం గ్లో కూడా తగ్గుతుంది. కాలేయం బిలిరుబిన్‌ను సరిగ్గా క్లియర్ చేయలేనప్పుడు ఇది జరుగుతుంది. చర్మంపై దురద – నీరసం: కాలేయ వైఫల్యం కారణంగా చర్మంపై దురద సంభవించవచ్చు. రక్తంలో కలుషితాలు చేరడం వల్ల దురద సమస్య పెరుగుతుంది. ఎల్లప్పుడూ నీరసంగా ఉంటుంది. చర్మం, మొహం పై మచ్చలు: కాలేయ వైఫల్యం కారణంగా, చర్మంపై లేత లేదా ముదురు రంగు మచ్చలు లేదా బర్త్‌మార్క్‌లు కూడా కనిపిస్తాయి.. వీటిని “లివర్ స్పాట్స్” అని కూడా పిలుస్తారు. నల్ల మచ్చలు: కాలేయ వైఫల్యం కారణంగా, శరీరంలో హార్మోన్ల మార్పులు కూడా సంభవిస్తాయి.. ఇది చర్మం రంగును ప్రభావితం చేస్తుంది. నల్ల మచ్చలు కనిపించడానికి కారణమవుతుంది. గోర్ల రంగు మారడం– చర్మం పొడిబారడం: కాలేయం దెబ్బతినడం వల్ల, గోళ్ల రంగు కూడా పసుపు రంగులోకి మారడం పెళసుగా మారడం కనిపసిస్తుంది.. ఇంకా చర్మం పొడిబారడం లేదా పగుళ్లు ఏర్పడే సమస్య రావచ్చు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక


## అవకాశాలొస్తేనే నటిస్తా




**తొలిఅడుగు :**'నేను మొదటి నుంచి కష్టపడి పనిచేశా. మంచి అవకాశాలొచ్చాయి. దానికి సంతృప్తిగా ఉన్నా. అవకాశాల కోసం ఆడిషన్స్ ఇచ్చే పరిస్థితిలో లేను. హాలీవుడ్ కోసమో, మరో చోటో ఆఫర్ల కోసం ఆడిషన్స్‌కు వెళ్లాల్సిన అవసరం నాకు లేదు. మూడు దశాబ్దాలపాటు సాగిన నా కెరీర్‌లో ఎన్నో సినిమాలు విమర్శకుల నుంచి ప్రశంసలు పొందాయి. ఇలా 30 ఏళ్ల పని తర్వాత కొత్తగా ఆడిషన్స్ పాల్గొనే ఓపిక నాకు లేదు. నా టాలెంట్ గురించి తెలుసుకోవాలంటే గత చిత్రాలను చూడండి. నేను సరిగ్గా సరిపోతుంటే ఆడిషన్ చేయాల్సిన అవసరం లేదు. ఏదేమైనా నా జీవితంలో కుటుంబానికి మొదటిస్థానం. పని కోసమో మరింత పేరు ప్రతిష్టల కోసమో ఆరాటపడుతూ ఎక్కువ కాలం పిల్లలకు దూరంగా ఉండటం నా వల్ల కాదు' అని బాలీవుడ్ కథానాయిక శిల్పాశెట్టి కుంద్రా అన్నారు. బాజీఘర్ లాంటి బాక్సాఫీస్ హిట్స్ ఇచ్చిన శిల్పాశెట్టికి బాలీవుడ్‌లో స్టార్‌డమ్ దక్కలేదు. ఉత్తరాది కథానాయికల్లో తక్కువమందికే సాధ్యమైన విధంగా టాలీవుడ్ సహా దక్షిణాదిలో చెప్పుకోదగ్గ సంఖ్యలోనే సినిమాలు చేసినా ఇక్కడా పెద్ద పేరు రాలేదు. వెంకటేష్‌తో సాహసవీరుడు సాగరకన్య, నాగార్జునతో ఆజాద్, వీడెవడండీ బాబు వంటి పలు తెలుగు సినిమాల్లో నటించారు. నేటికీ అడపా దడపా సినిమాలు చేస్తూనే ఉన్నారు.

## పుష్ప సినిమాలో నటిస్తానని చెప్పా

**తొలిఅడుగు :** టాలీవుడ్ డైరెక్టర్ సుకుమార్ కూతురు సుకృతి వేణి లీడ్ రోల్‌లో నటించిన డెబ్యూ చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై సుకుమార్ రైటింగ్స్ బ్యానర్–గోపీటాకీస్‌తో కలిసి నవీన్ యేర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మించారు. తబితా సుకుమార్ సమర్పిస్తున్న ఈ మూవీ జనవరి 24న విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా చిత్రబృందం తాజాగా ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఈ సందర్భంగా సుకృతి మాట్లాడుతూ, 'చిన్నప్పటి నుండి నటించడం చాలా ఇష్టం. నాన్న సినిమాల్లో నటిస్తానని చాలాసార్లు అడిగాను. పుష్ప, పుష్ప 2కి కూడా అడిగాను. 'నా టీచర్స్, స్నేహితులు, తెలిసినోళ్లందరూ నువ్వు పుష్పలో నటిస్తున్నావా' అని అడిగేవారు. అప్పుడు మాత్రం 'చేస్తలేను నాకు చేయబుద్ది అవ్వలేదు. ఎందుకంటే నేను సుకుమార్ పాపను కదా.. అందుకే పెట్టినారు అనుకుంటారు' అన్నా. కానీ అసలు విషయమేంటంటే.. డాడీని పుష్పలో యాక్ట్ చేస్తా అని అడిగితే.. ఆడిషన్ చెయ్.. చూద్దాం అన్నారని సమాధానమిచ్చింది.




## మనోహరంగా మాట వినాలి



**తొలిఅడుగు :** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు పార్ట్–1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్ర పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'మాట వినాలి' అంటూ సాగే మొదటి గీతాన్ని నిర్మాతలు ఆవిష్కరించారు. ఈ పాటను స్వయంగా పవన్ కళ్యాణ్ ఆలపించడం విశేషం. సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసే 'మాట వినాలి' లిరికల్ వీడియోతో 'హరి హర వీర మల్లు' సంగీత ప్రయాణం మొదలైంది. 'వినాలి, వీరమల్లు మాట చెప్తే వినాలి' అంటూ తెలంగాణ మాండలికంలో పవన్ కళ్యాణ్ చెప్పే హృద్యమైన పంక్తులతో పాట ప్రారంభమైన తీరు అమోఘం. అందరూ పాడుకునేలా అర్ధవంతమైన పంక్తులు, శక్తివంతమైన జానపద బీట్ లతో 'మాట వినాలి' గీతం మనోహరంగా ఉంది. పెంచల్ దాస్ అందించిన సాహిత్యం లోతైన భావాన్ని కలిగి ఉంది. మంచి మాటలను వినడం, వాటి నుండి వచ్చే జ్ఞానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అద్భుతమైన సందేశంతో ఈ పాట సాహిత్యం నడిచింది. ప్రతి వాక్యం విలువైన జీవిత పాఠాలను అందిస్తుంది. జీవితంలో సానుకూలత, ధర్మాన్ని స్వీకరించడానికి శ్రోతలను ప్రోత్సహిస్తుంది. అటవీ నేపథ్యంలో చిత్రీకరించిన 'మాట వినాలి' పాట విజువల్స్ ఆకట్టుకున్నాయి. అడవిలో మంట చుట్టూ వీరమల్లు అనుచరుల బృందం గుమిగూడినట్లుగా లిరికల్ వీడియోలో చూపించారు. ఇక పవన్ కళ్యాణ్ గ్రేస్‌ఫుల్ డ్యాన్స్‌లు పాట విడుదలైన కొద్ది నిమిషాల్లోనే సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారాయి. ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన ఈ మనోహరమైన, ఆకర్షణీయమైన గీతం సంగీత ప్రియుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునేలా ఉంది. 'హరి హర వీరమల్లు' చిత్రం పాన్ ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో అలరించనుంది. ఈ క్రమంలో మొదటి గీతాన్ని తెలుగులో మాట వినాలి, తమిళంలో కెక్కనుం గురువే, మలయాళంలో కేల్‌క్కనం గురువే, కన్నడలో మాతు కేలయ్యా, హిందీలో బాత్ నీరాలి గా విడుదల చేశారు.

## కంగువ సౌండ్‌పై దేవి ఏమన్నాడంటే?



**తొలిఅడుగు** సూర్య సినిమా 'కంగువా' మీద విడుదల ముంగిట ఏ స్థాయిలో అంచనాలున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కానీ ఆ అంచనాలను అందుకోవడంలో సినిమా ఘోరంగా విఫలమైంది. గత ఏడాది ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోనే అతి పెద్ద డిజాస్టర్లో ఒకటిగా కంగువా నిలిచింది. ఈ సినిమాతో సంగీత దర్శకుడిగా మరో మెట్టు ఎక్కుతాడనుకున్న దేవిశ్రీ ప్రసాద్ సైతం విమర్శలు ఎదుర్కొన్నాడు.సినిమా చూసి బయటికి వచ్చిన వాళ్లంతా అందులోని శబ్ద కాలుష్యానికి తట్టుకోలేక తలలు పట్టుకున్నారు. సినిమాలో పాత్రలన్నీ అదే పనిగా అరుస్తూ ఉంటే.. నేపథ్య సంగీతం సైతం మరీ లౌడ్‌గా ఉండడం ప్రేక్షకులకు చిర్రెత్తుకొచ్చేలా చేసింది. దీంతో సౌండ్ ఎఫెక్ట్స్ గురించి రిలీజ్ టైంలో బాగా ట్రోలింగ్ జరిగింది. దీంతో ఈ సినిమాకు సౌండ్ ఇంజినీర్‌గా పని చేసిన ఆస్కార్ విన్నింగ్ టెక్నీషియన్ రసూల్ పొకుట్టి సైతం పరోక్షంగా బ్యాగ్రౌండ్ స్కోర్ మీద అసహనం వ్యక్తం చేశాడు. ఈ శబ్ద కాలుష్యం వల్ల ఒకసారి చూడ్డానికే తలపోటు వస్తుండడంతో రిపీట్ ఆడియన్స్ ఎలా వస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ విమర్శలపై తాజాగా దేవిశ్రీ ప్రసాద్ స్పందించాడు. ఎవరి పేరూ ప్రస్తావించలేదు కానీ.. కంగువా సినిమాకు తన వర్క్ విషయంలో ఎక్కువగా ప్రశంసలే వచ్చాయని, విమర్శలు చేసిన వాళ్లు తక్కువ అని దేవి పేర్కొన్నాడు. "నేను సోషల్ మీడియాలో వచ్చే ట్రోల్స్‌ను పట్టించుకోను. నా పని నేను చేసుకుంటూ వెళ్తాను. మనం ఏది చేసినా విమర్శించేవాళ్లు ఉంటారు. కంగువా ఆల్బం నాకు చాలా స్పెషల్. అందులో మన్నిప్పు పాటకు ఎన్నో ప్రశంసలు వచ్చాయి. సూర్య ఫ్యాన్స్ ఆ పాటను ఎంతగానో సెలబ్రేట్ చేసుకున్నారు. సూర్య గారు కూడా నాకు ఫోన్ చేసి మ్యూజిక్ గురించి అరగంట మాట్లాడారు. ప్రతి సినిమాలోనూ మంచి చెడులు ఉంటాయి. కంగువ సినిమా కోసం టీం ఎంత కష్టపడిందో దాని విజువల్స్ చూసినా, సూర్య నటనను పరిశీలించినా అర్ధమవుతుంది. మేమందరం ఎంతో కష్టపడి, ఎంజాయ్ చేస్తూ పని చేసిన సినిమా అది. కొందరికి ఈ సినిమా నచ్చకపోయినా.. మేం మాత్రం కంగువా విషయంలో గర్వపడుతున్నాం" అని దేవిశ్రీ ప్రసాద్ స్పష్టం చేశాడు.


# బుమ్రాకు బెర్తు.. హైదరాబాదీ సిరాజ్‌కు చుక్కెదురు

షమీ రీఎంట్రీ, గిల్‌కు వైస్ కెప్టెన్సీ

ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్, చాంపియన్స్ ట్రోఫీకి జట్టు ఎంపిక

ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు ఎంపికపై ఉత్కంఠకు తెరపడింది. ఇటీవలి పేలవ ప్రదర్శనకు చెక్ పెడుతూ అనూహ్య మార్పులకు ఆస్కారం ఉంటుందనుకున్న అభిమానులకు నిరాశే ఎదురైంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌తో పాటు చాంపియన్స్ ట్రోఫీకి పెద్దగా మార్పులేమి లేకుండానే బీసీసీఐ జట్టును ఎంపిక చేసింది. గాయంతో ఇబ్బంది పడుతున్న బుమ్రాకు బెర్తు ఇచ్చిన సెలెక్టర్లు హైదరాబాదీ సిరాజ్‌కు మొండిచేయి చూపారు. రోహిత్‌శర్మకు డిప్యూటీగా గిల్‌కు చాన్స్ దొరకగా, గాయం నుంచి తేరుకున్న షమీ రీఎంట్రీ ఇచ్చాడు. అర్ష్‌దీప్‌సింగ్ వన్డేల్లోకి రాగా, ఆల్‌రౌండర్లకు పెద్దపీట వేశారు. ప్రక్షాళన అంటూ గప్పాలకు పోయిన బీసీసీఐ అనుభవానికే మొగ్గుచూపింది.





తొలిఅడుగు ముంబై: స్వదేశంలో ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్, పాకిస్థాన్ వేదికగా వచ్చే నెలలో జరిగే ప్రతిష్ఠాత్మక చాంపియన్స్ ట్రోఫీ కోసం బీసీసీఐ శనివారం భారత జట్టును ప్రకటించింది. అనూహ్య మార్పులేమి లేకుండా 16 మందితో కూడిన జట్టును ఎంపిక చేసింది. బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సెలెక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగర్కార్, కెప్టెన్ రోహిత్‌శర్మ జట్టు ప్రకటిస్తూ పలు అంశాలపై మాట్లాడారు. ఇటీవలి ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో గాయపడ్డ స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను ఎంపిక చేసిన సెలెక్టర్లు నిలకడగా రాణిస్తున్న హైదరాబాదీ స్పీడ్‌స్టర్ సిరాజ్‌కు మొండిచేయి చూపారు. గాయం నుంచి తేరుకున్న సీనియర్ పేసర్ షమీ..దాదాపు 14 నెలల తర్వాత తిరిగి జట్టులో చోటు దక్కించుకున్నాడు. చైనామన్ స్పిన్నర్ కుల్దీప్‌యాదవ్‌కు చోటు లభించింది. ఇక టీ20ల్లో మెరుగ్గా రాణిస్తున్న లెఫ్టార్మ్ పేసర్ అర్ష్‌దీప్‌సింగ్‌కు సెలెక్టర్లు వన్డేల్లో అవకాశం కల్పించారు. దుబాయ్‌లో పిచ్ పరిస్థితులను అంచనా వేస్తూ సెలెక్టర్లు ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. రోహిత్‌శర్మకు డిప్యూటీగా శుభమన్ గిల్‌కు వైస్‌కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన సెలెక్టర్లు ఆల్‌రౌండర్లకు పెద్దపీట వేశారు. హార్దిక్‌పాండ్యాకు తోడు అక్షర్‌పటేల్, వాషింగ్టన్ సుందర్, జడేజాకు అవకాశం కల్పించారు. ఫస్ట్ చాయిస్ వికెట్‌కీపర్‌గా రిషబ్ పంత్ చోటు దక్కించుకోగా, రిజర్వ్‌గా కేఎల్ రాహుల్ వ్యవహరించనున్నాడు. యువ పేసర్ హర్షిత్‌రానాను కేవలం ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు ఎంపిక చేశారు. ఫిట్‌నెస్ ఉంటేనే: బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో గాయపడ్డ బుమ్రా ప్రస్తుతం జాతీయ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ)లో పునరావాసం పొందుతున్నాడు. వచ్చే నెల 19వ తేదీ నాటికి మ్యాచ్ ఫిట్‌నెస్ సాధిస్తేనే బుమ్రాకు జట్టులో చోటు ఉంటుందని సెలెక్టర్లు స్పష్టం చేశారు. ఒకవేళ అప్పటికి బుమ్రా ఫిట్‌నెస్ సాధించకపోతే అతని స్థానంలో పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్‌కుమార్‌రెడ్డి చోటు దక్కించుకునే అవకాశముంది. ఇదిలా ఉంటే బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లోబుమ్రా జతగా అదరగొట్టిన సిరాజ్‌ను సెలెక్టర్లు పక్కకు పెట్టారు. దీనిపై రోహిత్‌ను ప్రశ్నించగా, జట్టులో సమతూకం కోసం సిరాజ్‌ను దురదృష్టవశాత్తు ఎంపిక చేయలేకపోయామని సమాధానమిచ్చాడు. చాంపియన్స్ ట్రోఫీలో కేవలం ముగ్గురు పేసర్లకు పరిమితమయ్యామని పేర్కొన్నాడు. సిరాజ్ లేకపోవడం లోటైనా మాకు ఆప్షన్స్ లేవని అన్నాడు. ఇక ఫార్మాట్‌తో సంబంధం లేకుండా రాణిస్తున్న జైస్వాల్‌ను వన్డేల్లోకి తీసుకున్నామని వివరించాడు. ఇదిలా ఉంటే విజయ్ హజారేలో పరుగుల వరద పారించిన కరణ్ నాయర్‌ను సెలెక్టర్లు కనీసం పరిగణనలోకి తీసుకోలేకపోయారు.

భారత జట్టు:

రోహిత్(కెప్టెన్), గిల్(వైస్ కెప్టెన్), కోహ్లీ, శ్రేయాస్, రాహుల్, హార్దిక్, అక్షర్, సుందర్, కుల్దీప్, బుమ్రా, షమీ, అర్ష్‌దీప్, జైస్వాల్, పంత్, జడేజా, రానా (ఇంగ్లండ్ సిరీస్‌కు)

# ఫైనల్లో భారత్ ఖో ఖో ప్రపంచకప్

తొలిఅడుగు న్యూఢిల్లీ: అరంగేట్రం ఖోఖో ప్రపంచకప్‌లో ఆతిథ్య భారత్ అదరగొడుతున్నది. గ్రామీణ క్రీడలో తమకు తిరుగులేదని చాటిచెబుతూ మెగాటోర్నీలో భారత పురుషుల, మహిళల జట్లు ఫైనల్లోకి దూసుకెళ్లాయి. శనివారం జరిగిన వేర్వేరు సెమీస్ మ్యాచ్‌లో మన జట్లు దుమ్మురేపాయి. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన పురుషుల సెమీస్‌లో భారత్ 62-42తో దక్షిణాఫ్రికాపై విజయం సాధించింది. పాయింట్ల కోసం ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. తొలి టర్న్‌లో ప్రతీక్ వైకర్, ఆదిత్య గన్పులెను దక్షిణాఫ్రికన్లు సమర్థంగా నిలువరించగా, రెండో బ్యాచ్‌లో వచ్చిన అనికేత్ పోతే




సఫారీలను రెండున్నర నిమిషాల పాటు అడ్డుకున్నాడు. రెండో టర్న్‌లో నిఖిల్, ఆదిత్య, గౌతమ్ రాణించడంతో భారత్ 24-20 ఆధిక్యం కనబరిచింది. కీలకమైన మూడో టర్న్‌లో రామ్‌జీ కశ్యప్, పబనీ సబర్, సుయాశ్ రాణించడంతో టీమ్‌ఇండియా గెలుపు ఖరారైంది. మరోవైపు %u%మహిళల సెమీస్‌లో భారత్ 66-16తో దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. ఆదివారం జరిగే ఫైనల్లో నేపాల్‌తో భారత్ తలపడుతుంది.

# స్వియాటెక్ జోరు



తొలిఅడుగు మెల్‌బోర్న్: సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పోలండ్ భామ ఇగా స్వియాటెక్ జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ మూడో రౌండ్ పోరులో రెండో సీడ్ స్వియాటెక్ 6-1, 6-0తో ఎమ్మా రదుకాన్(బ్రిటన్)పై అలవోక విజయం సాధించింది. గంటా 10 నిమిషాల పాటు జరిగిన పోరులో స్వియాటెక్ కండ్లు చెదిరే షాట్లతో చెలరేగింది. బలమైన ఫోర్‌హ్యాండ్, బ్యాక్‌హ్యాండ్ షాట్లకు తోడు దీటైన సర్వ్‌లతో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసింది. మ్యాచ్ మొత్తమ్మీద స్వియాటెక్ రెండు ఏస్‌లు, మూడు డబుల్ ఫాల్ట్స్, 24 విన్నర్లు కొట్టింది. 12సార్లు అవసర తప్పిదాలు చేయగా, 12 బ్రేక్ పాయింట్లలో ఐదింటిని కాపాడుకుంది. మిగతా మ్యాచ్‌ల్లో నవారో 6-4, 3-6, 6-4తో జుబెర్‌పై, రిబకినా 6-3, 6-4తో దయానా యస్ట్రేమస్కాపై, స్విటోలినా2-6, 6-4, 6-0తో పౌలినిపై, మాడిసన్ కీస్ 6-4, 6-4తో కొలిన్స్‌పై, కసాట్కినా 7-5, 6-1తో పుతినెత్సెవాపై గెలిచి ముందంజ వేశారు. పురుషుల విభాగంలో టేలర్ ఫ్రిట్జ్ 6-3, 5-7, 6-7(1/7), 4-6తో మోన్‌ఫిల్స్ చేతిలో ఓడిపోయాడు. జానిక్ సిన్నర్ 6-3, 6-4, 6-2తో గిరోన్‌పై గెలిచాడు.

# సాత్విక్ జోడీ నిష్క్రమణ

తొలిఅడుగు న్యూఢిల్లీ: ఇండియన్ ఓపెన్ సూపర్-750 టోర్నీలో భారత ప్రస్థానం ముగిసింది. టైటిల్‌పై ఆశలు రేపిన భారత స్టార్ జోడీ సాత్విక్‌సాయిరాజ్, చిరాగ్‌శెట్టి పోరాటానికి సెమీఫైనల్లోనే చుక్కెదురైంది. శనివారం జరిగిన పురుషుల డబుల్స్ సెమీస్‌లో సాత్విక్, చిరాగ్ జోడీ 18-21, 14-21తో గో జె ఫి-నూర్ ఇజుద్దీన్(మలేషియా) ద్వయం చేతిలో ఓటమిపాలైంది. దాదాపు 40 నిమిషాల పాటు సాగిన మ్యాచ్‌లో ఏడో సీడ్ సాత్విక్, చిరాగ్ జంట తొలి గేమ్‌లో మాత్రమే ఒకింత దీటైన పోటీనిచ్చింది. అయితే కీలకమైన రెండో గేమ్‌లో ప్రత్యర్థికి సవాలు విసిరేందుకు ప్రయత్నించినా లాభం లేకపోయింది. మెరుపు లాంటి స్మాష్‌లకు తోడు సుదీర్ఘమైన ర్యాలీలతో మలేషియా జోడీ కీలక పాయింట్లు ఖాతాలో వేసుకుని మ్యాచ్‌ను తమ వశం చేసుకుంది.

